

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 15 మార్చ్ 2024

# అమ్మ ఆదర్శ కమిటీలచే...
# పాఠశాలతో మౌలిక వసతుల కల్పన






- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు.
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూమహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలనుసత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు.గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫారలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.

వివరాలు 2లో

# బెల్ట్ మత్తులో...
# అధికారులు..!

3 నుంచి 8 వరకు బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ప్రజలు యువత మద్యం బారి నుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంది. మత్తు పదార్థాలతో పాటు ఎక్కడ మద్యం బెల్ట్ దుకాణాలు నడపకూడదని కఠినంగా ఆదేశాలిచ్చిన , అధికారులు మాత్రం బెల్టు మత్తులో, ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వివరాలు 2లో

## అనాథ ఆశ్రమం ఏర్వాటు చేయాలని..
# సెల్ టవరెక్కిన ముగ్గురు యువకులు..!

–సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క రావాలని పట్టు
–ఎంపీడీఓ సూచనతో దిగొచ్చిన యువకులు



బెజ్జంకి,సూర్యన్యూస్: అనాథ పిల్లలకు,వృద్ధులకు అనాథ ఆశ్రమం నిర్మించాలని ముగ్గురు యువకులు మండల కేంద్రంలోని సెల్ టవరెక్కి గురువారం నిరసన తెలిపిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంట పల్లి,జంగపల్లి గ్రామాలకు చెందిన బామండ్ల రాజు,కొంకటి వేణు,మంకాల ప్రశాంత్ కరీంనగర్ పట్టణంలో పలువురు వృద్ధులకు,అనాథలకు తోచిన విధంగా సహాయమందజేస్తూ సామాజిక సేవ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు.

వివరాలు 2లో

## విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలి



అందోల్ మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని డాకూరు గ్రామంలో వెన్నెల యువజన సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.53 మంది విద్యార్థులకు

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ
## జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్

అందించారు. ఈ కార్యక్రమంలో డాకూర్ వెన్నెల యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ గౌడ్, మండల విద్యాధికారి బండి కృష్ణ, అక్సాన్పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అజయ్, పద్మారావు, దుర్గయ్య, పంచాయతీ కార్యదర్శి వినీత్ కుమార్, వెన్నెల యువజన సంఘం సభ్యులు, అధ్యాపక బృందం చంద్రశేఖర్, సర్దార్, మాధవి, జ్యోతి పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే...

## పాఠశాలతో మౌలిక వసతుల కల్పన

మొదటిపేజీ తరువాయి...

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు, కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్ కోడ్ యూనిఫామ్స్ మహిళా సంఘాల ద్వారా కుట్టుటకు కొలతలు తీసుకునే ప్రక్రియ రాబోవు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వ బీసీ,ఎస్సీ ,ఎస్టీ ,సోషల్ వెల్ఫేర్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతోమండలల వారిగా మున్సిపాలిటీల వారీగా బాలురు ,బాలికల పాఠశాలలు ఎన్ని ఉన్నాయి.గుర్తించాలన్నారు. డ్రింకింగ్ వాటర్ స్టోరేజ్ లేని దగ్గర స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని మైనర్ ,మేజర్ వర్క్స్ ప్రతిపాదించాలని ,ఎగ్జిస్టింగ్ టాయిలెట్స్ ఏమైనా ఉంటే మరమ్మతులు చేయించాలని ఎలక్ట్రిఫికేషన్ నూతన మరుగుదొడ్లనిర్మాణంలో గర్ల్స్ పాఠశాలకు ప్రతిపాదించాలన్నారు. పాఠశాలలో బాల బాలికలకు యూనిఫామ్ కుట్టుటకు కొలతలు క్లాస్ వైస్ లిస్టు తీసుకుని పాఠశాలలను నడుస్తున్న సమయంలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. గ్రామపంచాయతీ స్థాయిలో అనుభవిజ్ఞులైన గ్రామైక్య సంఘులను గుర్తించి ఏపీఎం సూపర్వైజర్ లో పర్యవేక్షణ చేసి వారికి మాత్రమే యూనిఫామ్ కుట్టుటకు అనుమతించాలన్నారు. క్వాలిటీ కి ప్రాధాన్యతనివ్వాలనిమ్యాచింగ్ అనేది ప్రాపర్ గా ఉండాలని మెదక్ మండల హెడ్ క్వార్టర్ లో మున్సిపాలిటీలో ఎక్కువమంది వివో లు యూనిఫామ్ కుట్టే అనుభవజ్ఞులు ఉంటారని చెప్పారు. మన ఊరు మనబడి భాగంగా ప్రారంభించిన వర్కులు 34 శాతం ఉండగా 66% ఏమైనా రిక్వైర్మెంట్ గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఏడి మైన్స్ జయరాజ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఈఈ నర్సింలు , మోప్మా పిడి ఇందిరా,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ మత్తులో... అధికారులు..!

మొదటిపేజీ తరువాయి...

వివరాల్లోకి వెళితే.. రేగోడు మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు గ్రామ పంచాయితీలు మినహా .. ఒక గ్రామంలో సుమారు 3 నుంచి 8 వరకు బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రేగోడు వైన్ షాప్ నుంచి బెల్ట్ దుకాణాలకు మద్యం సరఫరా విచ్చలవిడిగా చేస్తున్నట్లు సమాచారం. ఇక్కడి నుంచి తీసుకెళ్లిన మద్యాన్ని మరింత అధిక ధరలకు గ్రామాల్లో విక్రయిస్తూ యువతను మద్యానికి బానిసలుగా చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేవు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు తనఖీలకు వచ్చినట్టే వచ్చిన.. బెల్ట్ దుకాణాలు మాత్రం యదేచ్ఛగా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. సంబంధిత అధికారుల పుణ్యమా బెల్టు నిర్వాహకులు అక్రమ దందాను అధికారుల సాక్షిగా జోరుగా నడిపిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ దుకాణాలపై కఠినంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో అవగతం అవుతుంది. ఇదిలా ఉండగా వైన్స్ సమీపంలోని పంట పొలాల్లో మందు బాబులు బహిరంగంగా మద్యం సేవిస్తూ మహిళలను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా తమదే ఇష్టరాజ్యం అన్నట్లుగా వ్యవహరించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మెదక్ ఎక్సైజ్ సిఐ వివరణ కోరగా బెల్ట్ షాపు నిర్వాకులపై కేసులు కూడా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఒక్క వినియోగదారునికి ఎంత మద్యం ఇవ్వాలని ప్రశ్నించగా 12 బీర్ బాటిల్లు ఇవ్వాలని అన్నారు. క్వాటర్లు, ఫుల్ బాటిల్స్ ఎన్ని ఇవ్వాలి అని ప్రశ్నించగా సమాధానం దాటవేస్తూ ఫోన్ కట్ చేశారు.

# ప్రజలు కిడ్నీ సమస్యలకు...

## గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి..!



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; వేసవికాలంలో ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులకు త్వరగా గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల దానికి సంబంధించిన డాక్టర్ల సలహాలు,సూచనలతో ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా భానూరు గ్రామంలో ఏషియన్ పెయింట్స్ పటాన్ చెరు హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు సంయుక్తంగా కిడ్నీ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ ఈ రోజు ప్రధానంగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది హై బీపీ వల్ల, మధుమేహం అదుపులో లేకపోవడం వల్ల కిడ్నీలు చెడిపోయి అవి దీర్ఘకాలిక వ్యాధిగా మారి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. కాబట్టి డాక్టర్ల సూచనలు సలహాలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలినీ అలవాటు చేసుకుని,ఇలాంటి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

అలాగే ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ వ్యాధులకు గురికాకుండా ఉంటారో తెలియజేశారు. ప్రధానంగా ఇది వేసవికాలం నీరు సరిపడా తీసుకోకపోయినా, మిగతా బీపీ షుగర్ గాని ఇలాంటి అదుపులో లేకపోయినా తరువాత పొగ,మద్యం ఇలాంటి చెడు అలవాట్ల వల్ల కూడా కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి మనం రోజు నిత్యం వ్యాయామం చేస్తూ సరైన ఆహారం తీసుకొని సరైన జీవనశైలిని పాటిస్తూ డాక్టర్ల సలహాలు సూచనలతో మనకు ఉన్నటువంటి బీపీని గాని షుగర్ వ్యాధులను గాని అదుపులో ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కిడ్నీలు చెడిపోతే దానికి సంబంధించినటువంటి డాక్టర్ల ద్వారా వాళ్ళు సూచించిన విధంగా మందులు వాడుతూ, ఆహార నియమాలు పాటిస్తూ ఆ వ్యాధులు మరింత ముదర కుండా అదుపులో ఉంచుకునేలాగా జీవనశైలిని మార్చుకొని చికిత్స పొందుతూ ఆరోగ్యంగా ఉండేలాగా ప్రయత్నించాలని ఆయన సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో బానూరు గ్రామ ప్రజలు, సి మాణిక్య రెడ్డి,సద్గుణ,ఆర్ నాగయ్య,ఎం వెంకటయ్య, మురళీధర్ రెడ్డి, అనసూయమ్మ, అంజయ్య గౌడ్,మల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఎండి ఆయాజుద్దీన్, శ్రీకాంత్ పాటిల్,డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

## -ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర రసాయనశాస్త్రం -ఎఎ, వాణిజ శాస్త్రం-ఎఎపరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో5399గాను 5146విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 302 గాను 289విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 95 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లా లో ఉన్నతూప్రాన్ -4 కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శశిధర్ మరియు అశోక్ మరియు ,జిల్లా లో ఉన్న రామాయంపేట ,నార్సింగి కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

## అనాథ ఆశ్రమం ఏర్పాటు చేయాలని..

# సెల్ టవరెక్కిన ముగ్గురు యువకులు..!

బెజ్జంకి మండల కేంద్రంలో ప్రభుత్వం అనాథ పిల్లలకు,వృద్ధులకు ఆశ్రమం నిర్మించాలనే డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క వచ్చి హామీ ఇవ్వాలని సుమారు రెండు గంటల పాటు టవరెక్కి నిరసన తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మీ డిమాండ్ ను అధికారుల దృష్టికి తీసుకువేళ్లేల కృషి చేస్తామని పలుమార్లు సూచించిన వినకపోవడంతో. ఎంపీడీఓ లక్ష్మప్ప సంఘటన స్థలానికి చేరుకోని మీ డిమాండ్ ను పై అధికారుల దృష్టికి తీసుకువేళ్లే యత్నం చేస్తామని సూచించడంతో యువకులు టవర్ దిగిరావడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. తమ ఆర్థిక ప్రయోజనాలు,గుర్తింపు కోసం నిరసన తెలుపలేదని..ఎందరో అనాథ పిల్లలు,వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువేళ్లాలనే ఉద్దేశ్యంతోనే టవరెక్కి నిరసన తెలిపినట్టు బామండ్ల రాజు ఎంపీడీఓ వద్ద అవేదన వ్యక్తం చేశారు. యువకుల డిమాండ్ ను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లే యత్నం చేస్తామని ఎంపీడీఓ సూచించారు.



# పట్టణంలో ఆర్యవైశ్యుల సంబురాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఈరోజు అనగా 14/03/24 గురువారం నాడు ఉదయం 11: 00 గంటలకు సదాశివపేట పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భమున సదాశివపేట ఆర్యవైశ్యులు సభ్యులు పట్టణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ గారి అధ్వర్యంలో సంబురాలు జరపడం జరిగింది. రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియపరిచారు మరియు తెలంగాణ ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ గారికి మరియు టిపిసిసి కార్య నిర్వాహక అధ్యక్షులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారికి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు మరియు మిఠాయిలు , బాణసంచులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మశెట్టి ప్రకాశం , ఆలయ సంఘం అధ్యక్షుడు అనుముల సాయిరాజ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్మ రమేష్ ,ర్యగల్ల అశోక్, వోదేల రవి , గంప కృష్ణ ,తాటికొండ వైద్యనాథ్, కంది మల్లేశం , తంగెడ్పల్లీ లక్ష్మణ, చిల్లపల్లీ వెంకన్న , పురం కృపాకర్, పరిశ్యం బిక్షపతి , సరాప్ శీను, చంద్రం ,మల్లికార్జున సుధాకర్, జీర్లపల్లీ సంగమేష్ , గంప ప్రవీణ్ , నిజంపురం రవి , యువజన సంఘం సభ్యులు బిజ్జల సంపత్, మల్లికార్జున వంశీ , శంకర్ ,గణేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ బిజెపి నేతలు



గజ్వేల్, మేజర్ న్యూస్; భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా దుబ్బాక మాజీ శాసన సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బిజెపి అధిష్టానం ప్రకటన చేసిన సందర్భంగా గురువారం గజ్వేల్ బిజెపి నేతలు రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా గచ్చిబౌలి లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ ఈసారి మెదక్ గడ్డమీద కాషాయ జెండా ఎగరడం ఖాయమని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి విభేదాలు లేకుండా కాషాయ జెండా కోసం మెదక్ గడ్డమీద బీజేపీ జెండా ఎగరడం కోసమే పనిచేయాలని కచ్చితంగా గెలుపు మనదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్ బండారి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్, నాయన సందీప్, ఆనంద సాయి గౌడ్, మైస విజయ్, మల్యాల స్వామి, లింగం ముదిరాజ్, అనంతరావుపల్లి మల్లేశం, సాయి, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాపై కమలం గెలుపు ఖాయం

## మండల పార్టీ అధ్యక్షుడు ఎలుముల దేవరాజు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావును ప్రకటించడం హర్షణీయమని బి జే పీ మండల పార్టీ అధ్యక్షుడు ఏలుముల దేవరాజు అన్నారు. గురువారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాల గడ్డపై కమలం వికాసం విరభూయనున్నదని అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజక వర్గంలో బిజెపి బలంగా ఉందన్నారు. మంచి మనిషి, ప్రజల నాయకుడు, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ కు తిరుగు లేదన్నారు. మెదక్ ఎంపి మాదేనని విర్ర వీగుతున్న హరీష్ రావుకు రఘునందన్ రావు ఎంపిక తో పరేషాన్ అవుతున్నారని అన్నారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటైన మొనగాడు రఘునందన్ రావు అని అన్నారు.

బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన రఘున్న మెదక్ ఎంపీగా విజయం సాధించడం తథ్యమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా కాబోతున్నాడని దేశానికి బిజెపియే శ్రీరామరక్ష అని అన్నారు.

రాష్ట్రంలో 17 ఎంపి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తిత్వం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రోశయ్య,నాయకులు మల్లేశం,రవి,రమేష్,స్వామి, నారాయణ రెడ్డి,భాను, యాదగిరి,సదానంద రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠ్యాంశాలను తమదైన శైలిలో బోధినీచారు.మండల కేంద్రము లోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గురువారం రోజున స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ విద్యార్థులు తయాచేసిన లెస్సన్ ప్లాన్లు ఎంతో బాగున్నాయని అన్నారు.ఆయా పాత్రలు పోషించిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు బాల్యం నుండి మంచి అలవాట్లను అలవరచుకొని భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రిన్సిపాల్ గా పి.మేఘన, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఎం.పూజిత, డి ఈ ఓ గా అయాన్ ఉపాధ్యాయులుగా అర్పిత, దివ్య,ఆరాధ్య, అక్షయ, ఆద్య,వైష్ణవి, దీపిష,పి ఏ లుగా లక్ష్మణ్ చారి, యశ్వంత్, అటెండర్ లుగా భాను, రేశ్వనీత్ పాత్రలను పోషించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్,తిరుమల రాణి, బాలమని, మనస్విని, స్వప్న,తార తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యం

## ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్



ఆటలలో గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలని, ఎప్పుడూ ఓటమికి కుంగిపోకూడదని ప్రముఖ శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, ఉద్బోధించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 'గస్టో- 2024' పేరిట నిర్వహిస్తున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలను గురువారం ఆయన క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగపురి రమేష్ మాట్లాడుతూ, ఐక్యత, క్రీడాస్ఫూర్తి, దృఢత్వం వంటి లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, క్రీడల యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించాలంటూ క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆయా వ్యక్తులు సమాజంలో ఎలా కలిసిపోవాలో, జట్టులో సమర్థవంతంగా ఎలా పనిచేయాలో నేర్చుకుంటారని చెప్పారు. అభ్యాసం చేసేటప్పుడూ, పోటీ పడేటప్పుడు, రెండు సందర్భాలలోనూ క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరించారు. వినూత్న ఆలోచనలతో పాటు క్రీడల వల్ల ఒనగూరే బహుముఖ ప్రయోజనాలను రమేష్ వివరించారు.మానసిక ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యతను సభాధ్యక్షత వహించిన గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ వివరించారు. క్రీడల పట్ల ఉత్సాహం, నిబద్ధతతో గస్టోలో పాల్గొంటున్న క్రీడాకారులను స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి అభినందించారు. మూడు రోజుల పోటీల గురించి స్పోర్ట్స్ మేనేజర్ తపస్వి వివరించారు.ఈ టోర్నమెంట్ క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, చెస్, బాస్కెట్బాల్ వంటి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని దాదాపు 26 కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన జట్లు వివిధ పోటీలలో పాల్గొంటున్నాయి. గస్టోలో పాల్గొనేవారిలో అథ్లెటిసిజం, క్రీడా నైపుణ్యం, ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయి.

# నూతన గ్రామ గౌడ సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



కొమురవెల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గురువారం రోజున గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొమురవెల్లి

గౌడ సంఘానికి చెందిన 43 మంది సభ్యుల సమక్షంలో గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా ముత్యం చిన్న పర్శరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శివలింగు రమేష్ గౌడ్, కోశాధికారిగా బత్తిని శివయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ముత్యం బాలనర్స్ గౌడ్, దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, కార్యదర్శులుగా ముత్యం స్వామి గౌడ్, దొడ్ల చిన్నస్వామి గౌడ్, ముఖ్య సలహాదారులుగా దొమ్మాట రమేష్ గౌడ్, బత్తిని చిన్న నరసింహులు గౌడ్, సంగం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు తల్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గౌడ సంక్షేమం కోసం ఎప్పుడు కట్టుబడి ఉంటానని గౌడ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తామని అన్నారు . ఎన్నికైన కమిటీ సభ్యులకు మల్లన్న ఆలయ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బత్తిని యాదయ్య గౌడ్ పెద్ద నరసింహులు గౌడ్ ముత్యం కరుణాకర్ గౌడ్ కొయ్యడ నరేష్ గౌడ్ దొడ్ల వెంకట స్వామి గౌడ్ దొమ్మాట అంజనేయులు గౌడ్ ముత్యం శేఖర్ గౌడ్ మంతపురి దేవయ్య గౌడ్ చందు గౌడ్ బత్తిని శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే సర్వసభ్య సమావేశం

కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అధ్యక్షతన తో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సమావేశానికి ఉమ్మడి కొండపాక మండల ఎంపీటీసీలు సర్పంచులు హాజరుకావాలని తెలిపారు మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కాగలరని తెలిపారు సమావేశంలో మండలంలో ఉన్న గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయంపాలన దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా కృషిత, డిఈఓగా అభిజిత్ రెడ్డి,ఎంఈఓగా రాంచరణ్ రెడ్డి, ఆర్డిడి గా సాత్విక్ రెడ్డి,ఉపాధ్యాయులుగా శ్రీజ, అనూష, శరణ్య, తేజశ్విని, శ్రీ హర్ష,సాత్విక, లిఖిత్ రెడ్డి,మహేష్, అభినవ్, యోగేందర్, తదితరులు వ్యవహరించారు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రవీందర్ రెడ్డి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు కృషి పట్టుదల అభినందనీయం

## –మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్; : కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు కృషి పట్టుదల అభినందనీయమని మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కొనియాడారు. భద్రాచలంలోని సీతారాముల కల్యాణానికి అందించే కోటి తలంబ్రాల దీక్షను గురువారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక కృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు కోటి తలంబ్రాల




ప్యాకెట్లను మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించిన భద్రాచల దేవస్థానం అపర రామదాసుగా కీర్తించి 150కిలోల ఓడ్లను అందించడం తెలంగాణ రాష్ట్రంలోని ఏ సంస్థకు ఇవ్వని అవకాశాన్ని మన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇవ్వడం హర్షించదగ్గ గొప్ప విషయమన్నారు. గోటితో వొలిచే ఈ అద్భుత కార్యక్రమంలో మనందరం పాల్గొనడం మన అదృష్టమని అన్నారు. భద్రాచలం మనం వెల్లకపోయిన కల్యాణానికి మన గజ్వేల్ నుండి కోటి తలంబ్రాలు వెళ్ళడం మనం చేసుకున్న పుణ్యం అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మన గజ్వేల్ పేరును భద్రాచల దేవస్థానంలో చిరస్థాయిగా నిలబెట్టిన అపర రామభక్తుడు రామకోటి రామరాజు ధన్యుడన్నాడు. గత సంవత్సరం కూడా కోటి తలంబ్రాల దీక్షలో వేలాది భక్తులు పాల్గొన్నారని ఈ సంవత్సరం 150కిలోల వొడ్లు వోలవాలి కాబట్టి లక్షల మంది భక్తులే లక్ష్యం అని శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు జీవితం ధన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ఇటిక్యాల చంద్రశేఖర్, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు రాజు, తాళ్ల పండు, కరాటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## : ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెలను రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలో ని కమలాపూర్, ఆరేపల్లి, టెంకటి, బుజరంపల్లీ, గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను కోటీశ్వరులను చెయ్యాలని డాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తానని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని కోరారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, విట్టల్, దేవేందర్ ,రాజేందర్ గౌడ్, సంతోష్, సంగమేశ్వర్, పెరుమల్ గౌడ్, జైపాల్ గౌడ్, మహేష్ గౌడ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## నోడల్ అధికారులు వెంకటేశం రాజేశ్వర్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల నోడల్ అధికారులు వెంకటేశం రాజేశ్వర్లు అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది సుధీర్.. దయానంద్.. హనుమాన్లు.. సుభాష్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

## –మంత్రి కొండ సురేఖకు కృతజ్ఞతలు



చిన్న కోదూర్, మేజర్ న్యూస్:పద్మశాలి సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని యూత్ కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామల సంతోష్ అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రాష్ట్ర అటవీ పర్యావరణం,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు.సామల సంతోష్ వెంట ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకుడు అనిల్, పద్మశాలి సంఘం నేతలు రోహిత్, సిరిసిల్ల సాహిత్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

# వీరశైవ లింగ యూత్ కుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణ్ ఖేడ్ పట్టణంలోని బసవ మండపంలో వీర శైవ లింగాయత్ కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మాజీ ఎంపీ సురేష్ షట్కర్ ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని కులాలు ఒకటే అని అందరికంటే ముందు మొదలుపెట్టింది శ్రీ మహత్య బసవేశ్వర్ స్వామి గారే అని అందుకే అయినని విశ్వ గురువు అంటరాని అన్నారు మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో తన గెలుపు కోసం లింగాయత్



సోదరులు చాలా కష్ట పడ్డారని తనకి లింగాయత్ సమాజానికి మంచి అనుబంధం ఉందని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమం కోసం కట్టు బడి ఉన్నారని అన్నారు అలాగే స్థానికుడు అనుభవగణ్యుడు అయిన సురేష్ కుమార్ షేట్కార్ ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి మాజీ ఎంపీ సురేష్ షట్కర్ మున్సిపల్ చైర్మన్ అనంద్ స్వరూప్ షట్కర్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ కి వీరశైవ లింగ యూత్ సభ్యులు శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అనంద్ షేట్కార్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ ఖేడ్ లింగాయత్ సంఘ నాయకులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వీడ్కోలు సమావేశం

## -డి.అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో ఈరోజు గురువారం నాడు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వేడుకోలు ఇవ్వడమైనది. బాల్యం మర్చిపోలేనిది, తిరిగిరానిదని, బాల్యాన్ని సంతోషంగా గడపాలి, బాగా చదివి ఉన్నత స్థానంలోకి వెళ్లి సమాజానికి తిరిగి సేవలందించాలని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. బాల బాలికలు ఘనంగా సంస్కృతి కార్యక్రమాలు జరుపుకోనున్నారు అని అన్నారు. మన సమాజం సంస్థ వారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు వారికి మండల విద్యాధికారి డి అంజయ్య అభినందించారు. తరువాత విద్యార్థులకు హాల్ టికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి లు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలనుండి జీవిస్తున్న శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి రెండు కాలు సరిగ్గా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చాడు. అయితే ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం డబ్బులు లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు బుధవారం రాత్రి శ్రీనివాస్ రెడ్డిని వాళ్ళ ఇంట్లో కలిసి తన ఆరోగ్య గురించి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే ఎలాంటి ఇబ్బంది కలిగిన తమని కొరమణి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, నమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ



రేగోడు సూర్య -మేజర్ న్యూస్: భారతీయ స్వయం సేవ ట్రస్ట్ సౌజన్యంతో మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రేగోడు మండలం టీ. లింగంపల్లి గ్రామంలో 400 మంది వికలాంగులకు 52 కిలోల సన్న బియ్యం, మంచి నూనె, ఉప్పు సబ్బులు, పప్పు దినుసులు, కోల్గేట్ ఉచితంగా పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులరాలు జై మెర్సి, సభ్యులు సైమన్, సంపత్ కుమార్ లకు ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మాజీ సర్పంచులు సుమంత వినోద్ కుమార్, రవీందర్, బాదన పల్లి నర్సింలు, సంగయ్య, బాలయ్య, సుభాష్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల జీవితాల్లో కాంగ్రెస్ పార్టీ చీకటి నింపింది



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మూడు రంగుల జెండా పార్టీ మూడు చక్రాల ఆటో కార్మికుల జీవితాల్లో చీకటి నింపిందని సిద్దిపేట ఆటో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పాల సాయిరాం మండిపడ్డారు.. ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం చూపకుండా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. బతుకు మీద భారంతో ఎంతోమంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో గురువారం రోజున నిర్వహించిన మీడియా సమావేశంలో ఆటో కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం వల్ల సుమారు 50లక్షల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికుల జీవితాలపై కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఆటో కార్మికుల జీవితాలు చిగురించాలంటే ప్రభుత్వం వారికి జీవన భృతి నెలకు 10000 రూపాయలు చెల్లించాలన్నారు. ఆటో లేని సమాజాన్ని ఊహించలేమని , ఆటో కార్మికుల సామాజిక , ఆర్థిక భద్రతను పరిగణించాలన్నారు. ఆటో నడిస్తేనే వారి జీవన చక్రం నడుస్తుందని, ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకు న్యాయం చేయకపోతే కార్మికులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు..

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐడిఏ బొల్లారం టు వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లోని ఐడిఏ బొల్లారం టు వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లారం పురపాలక సంఘ వైస్ చేర్మేన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ఆయన అసోసియేషన్ సభ్యులందరికి సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని నాణ్యత పరమైన విలువలను పాటిస్తూ బొల్లారం మెకానిక్ అసోసియేషన్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని ఆయన ఆకాంక్షించారు.అసోసియేషన్ సభ్యులు ఎవరైనా నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మొహమ్మద్, జనరల్ సెక్రటరీ సతీష్, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ రవికుమార్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జీతం అడిగితే వాతలు తేలేలా కొట్టిన అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వాష్ రూమ్స్ శుభ్రం చేసే వ్యక్తి జీతం అడిగినందుకు వాతలు తేలేలా కొట్టినట్లు సమాచారం. గత రెండు నెలలుగా జీతం ఇవ్వకపోవ డంతో ఇల్లు గడవక నోరు తెరిచి అడిగినందుకు ట్రాఫిక్ కానిస్టేబుల్ తన పైశాచికత్వాన్ని ప్రదర్శిం చాడని విశ్వసనీయ సమాచారం. దీంతో బాధితుడు న్యాయం కోసం అబిడ్స్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిసింది. ఈ విషయం బయటికి పోక్కకుండా అబిడ్స్ ఇన్స్పెక్టర్ బాధితుడిని పిలిచి బుజ్జగించినట్లు వినికిడి. తనకు జరిగిన అన్యాయంపై పలువురు నేతలను బాధితుడు సంప్రదించగా, వారంతా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ను కలిసినట్లు సమాచారం. అంతా కలిసి బాధితుడికి, కొట్టిన ట్రాఫిక్ పోలీస్ తోటి సారి చెప్పినట్లుగా తెలియ వచ్చింది. అనంతరం ఈ విషయాన్ని బయటకు తెలపవద్దని ... రెండు నెలల జీతం వెంటనే ఇస్తామని బాధితుడికి నచ్చ చెప్పారని పలువురు అనుకుంటున్నారు. న్యాయం జరగాల్సిన స్టేషన్లో దౌర్జన్యాలు జరిగితే పేదలకు అండగా ఎవరు నిస్తారని పలువురు ప్రశ్నించారు. డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని ఎన్ని మార్లు ట్రైనింగ్ ఇస్తున్న.. కొందరి పోలీసుల తీరుతో డిపార్ట్మెంట్కు చెడ్డ పేరు వస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులు బలహీనులకు అండగా నిలబడాలి తప్ప, చిన్నచూపు చూడకూడదని అనుకుంటున్నారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి

### జూన్,10వ తేదిలోపు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించాలి-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ తగిన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతోకల్సి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతికుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్. జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫార్మ్లను కుట్టే బాధ్యతనుసైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫారంలో కుట్టే సామర్థ్యంగల మహిళా సంఘాలను గుర్తించి, వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లను సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్,మేజర్ మరమ్మతు పనులు,నిరుపయోగంగా ఉన్న టాయిలె ట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికలకోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యంకల్పన వంటి మౌళిక వసతులు అమ్మ పాఠశాల కమిటీలద్వారా జూన్,10వ తేదివరకు కల్పించాలని సి.ఎస్. ఆదేశించారు. యూ.డి.ఐ.ఎస్. ఈ. 2023 ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనును గుర్తించి,కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరుచేసి, జిల్లా సమాఖ్యకు అప్పగించాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాలవారిగా ఏగ్జిక్యూటీవ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు కలెక్టరుకు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టరు కదిరవన్ పి. జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి, సి.పి.ఓ. డా. సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను చూరగొనాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి సేవ చేయడమే మన కర్తవ్యం అని, ఎల్లవేళలా వారి అవసరాలకు అనుగుణంగా నడుచుకొని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను చురాగొనాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం 12వ డివిజన్ బిఆర్ఎస్ జెనరల్ సెక్రెటరీ బట్ట మురళి తన వుట్టిన రోజు సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మురళిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సభ్యులు గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, గణేష్, లడ్డు, యుగంధర్, చంద్రమౌళి, రమణ, సురేష్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతకతతో రూపొందించిన మహీంద్రా పవరాల్ జనరేటర్ మార్కెట్లోకి విడుదల

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జనరేటర్ను మహీంద్రా పవరాల్ కంపెనీ మార్కెట్లో విడుదల చేసింది. సీపీసీబీ-4 ప్రమాణాలతో రూపొందించిన ఈ జనరేటర్ను మహీంద్ర పవరాల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ జైన్, రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ వేణుతో కలిసి ప్రారంభించారు. 10కిలో వాట్స్ నుంచి 625 కిలోవాట్ల సామర్థ్యంతో అందుబాటులో ఉన్నాయని సంజయ్ జైన్ తెలిపారు. జనరేటర్ ఉత్పత్తిలో మహీంద్ర పవరాల్ దేశంలో 22శాతంతో రెండో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. మిగతా జనరేటర్లతో పోలిస్తే మహీంద్ర జనరేటర్లు ఉత్తమ పనితీరు కనబరుస్తాయమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణానికి ఎలాంటి హానీ కలగకుండా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన ప్రమాణాలతో దీన్ని రూపొందించినట్లు సంజయ్ తెలిపారు. ఈ డీజిల్ జనరేటర్లను పూర్తిగా దేశంలోనే తయారు చేస్తున్నట్లు రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ వేణు తెలిపారు. ఈ జనరేటర్ నుంచి సూక్ష్మదూళి కణాలు, హానికారక వాయువుల విడుదల సాధారణ జనరేటర్లతో పోలిస్తే 90శాతం తక్కువగా ఉంటుందని వినోద్ వేణు తెలిపారు.




## భవాని కాలనీలోగల శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ఆధ్వర్యంలో సాయిబాబాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులందరికి వైష్ణవి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నీలకంఠం,ఆశోక్కుమార్,పండిత్ గణేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి. కమిషనర్కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగరానికి విచ్చేసిన పి.ఆర్.సి. కమీషనర్ను గురువారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఎస్.గంగాధర్ల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి వినతిపత్రం అందజేశారు. పే రివిజన్ కమీషన్ ప్రకారం నాల్గవ తరగతి ఉద్యోగులకు పూర్తిస్థాయిలో తగిన న్యాయం చేయాలని వారు ప్రత్యేకంగా పి.ఆర్.సి. కమీషనర్కు విన్నవించారు.

## నాసిక్లోని శ్రీత్రయంబకేశ్వర్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాసిక్లోని చారిత్రాత్మకమైన శ్రీత్రయంబకేశ్వర్ ఆలయంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్ సందర్శించి, ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకం,అర్చన పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన అతి పురాతనమైన దేవాలయాలు జీర్ణోద్ధారణ,ప్రభుత్వ నియంత్రణలనుంచి పురాతన దేవాలయాలను విముక్తి కలిగించాలంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండిత్ భరత్ భట్,సందీప్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల వ్యాధుల బారిన యువత

● 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్‌తో సతమతం - ఇది ఆందోళన కలిగించే అంశం ● తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహమే ప్రధాన కారణం ● విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్




హైదరాబాద్, మార్చి 14, 2024: యువత మూత్రపిండాల వ్యాధి బారిన పడుతున్నారనివిరించి హాస్పిటల్ నెఫ్రాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ తెలిపారు. దీనికి 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్‌కారణమన్నారు. ఇది న్మాత్రప్రిండాల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలాలు అస్పష్టంగా ఉన్నప్పటికీ యువకులలో తీవ్రమైన ఆనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమన్నారు. కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విరించి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమన్నారు. భారతదేశంలో2020లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందన్నారు. అనేక ఇతర వ్యాధులకు కూడా మధుమేహమే కారణమని చెప్పారు. మూత్రపిండాల వ్యాధి బారినపడుతున్న వ్యక్తుల సగటు వయస్సు 50 సంవత్సరాలు అన్నారు. అందులో 67శాతం పురుషులని తెలిపారు. ఆసక్తికరంగా.. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రెండు రెట్లు అధికంగా ఉన్నారని చెప్పారు. రోగులలో సగటు అంచనా వేసిన గ్లోమెరులర్ వడపోత రేటు (ఈజీఎఫ్ఆర్) అధ్యయనంలో 40 //1.73 ఒఅన్నారు. మూత్రపిండాల వ్యాధులతో ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. మూత్రపిండాల వైఫల్యం, హృాఎదయ సంబంధ వ్యాధులకు చికిత్స చేయకపోతే మరణానికి దారితీస్తుందన్నారు. మూత్రపిండాల వ్యాధికి మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, ధూమపానం, మూత్రపిండాల సమస్యలు,మూత్రపిండ రాళ్ళు, పుట్టుకతో వచ్చే మూత్రపిండ సమస్యల కుటుంబ చరిత్ర కారణమన్నారు. మూత్రపిండాల వ్యాధిని అరికట్టాలంటే ముందుగా గుర్తించడం, చికిత్స కీలకమన్నారు. తెలంగాణలో మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమని,హెచ్‌టీఎన్ (హైపర్‌టెన్షన్) రెండో స్థానంలో ఉందన్నారు.క్రానిక్ కిడ్నీ డిసిజ్ (సీకేడీ) చికిత్సలో ప్రధానంగా లక్షణాలను గుర్తించాలన్నారు. మందులు, షుగర్, బీపీ, రక్తహీనత, రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ పై దృాఎష్టి పెడుతుందన్నారు. ఆర్ఆర్టీ ఉత్తమ రూపం మూత్రపిండ మార్పిడి అన్నారు. డయాలసిస్‌లో హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్ ఉన్నాయన్నారు. ఏ డయాలసిస్ అనేది రోగి అవసరాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇటీవలి ఈఎస్కేడీ కోసం అనేక కొత్త పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో హోమ్ హీమోడయాలసిస్,నాక్టర్నల్ డయాలసిస్, షార్ట్ డైలీ హీమోడయాలసిస్, వేరియబుల్, పోర్టబుల్ డయాలసిస్ పరికరాలు, బయో ఆర్టిఫిషియల్ కిడ్నీలు, ఆన్‌లైన్ హీమోడయాఫిల్ట్రేషన్ ఉన్నాయని చెప్పారు.ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్, స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ నెఫ్రాలజీ డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడమాట్లాడుతూ దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి సాధారణ లక్షణాలు వ్యాధి దశపై ఆధారపడి మారవచ్చున్నారు.

## వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

-రెండు నెలల ఆదాయం రూ.98 వేలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. ఈ సంవత్సరం జనవరి 11వ తేదీనుంచి ఈనెల 14వ తేదీ వరకు (రెండు నెలలపాటు) ఈ దేవస్థానంలోని హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. మొత్తం 98 వేల 502 రూపాయలు వచ్చినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్ర మంలో దేవస్థానం ఈవో గోవాడ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి, అర్చకులు కె.వెంకటరత్నం, డి.అంబప్రసాద్, సిబ్బంది, భక్తులు లక్ష్మీపతి, రామారావు, కళ్యాణ్‌సింగ్, డి.మధుకర్, కృష్ణశాస్త్రి లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

-కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

-వెంగళరావునగర్‌లో పవర్‌బోర్‌వెల్స్ ప్రారంభించిన కేంద్ర మంత్రి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లోని ఈస్ట్ రహమత్‌నగర్ చాంద్‌పాషా దర్గా కల్లు కాంపౌండ్ గల్లీలో, లక్ష్మీనగర్ హనుమాన్ టెంపుల్ వద్ద పవర్ బోర్‌వెల్స్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వాన్ని నేడు యావత్ భారత దేశం కోరుకుంటోందన్నారు. మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజల క్షేమం కోసం, దేశ క్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతోందన్నారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించబోతోందని పేర్కొన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు నందికాశి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నగర ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా-పారదర్శకంగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించుటకు పటిష్టంగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్వోలు,ఏ.ఈ.ఆర్.ఓ.లు,నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తమకు కేటాయించిన విధులను ఏలాంటి లోటుపాట్లకు ఏలాంటి తావులేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్,డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, ఏ.ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలి : కె.యం. ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా మాజీ డి సి సి అధ్యక్షులు, నందానగర్ కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ కె.యం. ప్రతాప్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునే వరకు పట్టుదలతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులచే నిర్వహింపబడిన సాంస్కృాఎతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని, పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానన్నారు.



కుషాయిగూడ కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోవడం జరిగింది.కుషాయిగూడ కల్లుగీత గీత సహకార సంఘం అధ్యక్షుడిగా పనగట్ల రామరాజ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కాసుల సురేష్ గౌడ్ , ఉపాధ్యక్షుడిగా బుడంపల్లి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్లుగా పంజాల బాబు గౌడ్ , లింగాల సత్యనారాయణ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులను కుషాయిగూడ గౌడ సభ్యులు శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల రవీందర్ గౌడ్ సంకురి శ్రీనివాస్ గౌడ్, పులి ఆంజనేయులు గౌడ్ , కూరెల్లి అశోక్ గౌడ్, చిత్తుల నర్సింహా గౌడ్, పంజాల ముత్యాలు గౌడ్, సంకురి చైతన్య గౌడ్, సద్దల యాదయ్య గౌడ్, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

# మహిళలకి చట్ట సభల్లో సమాన అవకాశాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ప్రభావతి
- గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




గజ్వేల్, మేజర్ న్యూస్; మహిళలకి చట్ట సభల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఎస్ఎఫ్ఐ, టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ప్రభావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి.నిర్మల, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి వెంకట కిరణ్, టీఎస్ యూటిఎఫ్ మండల కార్యదర్శి బి. మహేశ్వరి, హాస్టల్ వార్డెన్ లక్ష్మి మరియు జ్యోతిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నప్పటికి వారి భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో లేదన్నారు. మేనేజ్మెంట్ రంగంలో వారి భాగస్వామ్యం గతం కంటే తగ్గుతుందని దీనికి కారణం కుటుంబ బాధ్యతలు, మహిళల పట్ల వివక్ష ఒక కారణం కాగా ప్రస్తుతం మహిళను దేవతగా పూజించే దేశంలో మహిళలు అభద్రతా భావానికి గురి కావడం ఒక విచారకరమైన కారణం అని అన్నారు. మహిళల రక్షణకోసం ఎన్ని చట్టాలు ఉన్న ముక్కు పచ్చలారని పసి పాప నుండి పండు ముసలి వరకు లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురి కావడం యావత్ ప్రపంచంలో భారతదేశానికి తలవంపులు తెచ్చే విధంగా ఉందని అన్నారు. కఠినమైన చట్టాలు ఉండి కూడా ఈ విధమైన దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి అంటే వైఫల్యం ఎవరిది..? దీనికి బాధ్యత ఎవరూ వహించాలి అని ఆలోచించాల్సిన అవసరంతో పాటు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నావ్, హత్రాస్ లాంటి ఘటనల్లో కఠినమైన చట్టాలు ఉన్నా కూడా నేరస్థులకు సకాలంలో శిక్షలు పడకపోగా అధికార దుర్వినియోగంతో బాధితులకు వేధింపులకు గురిచేయడం, బాధితులకు సకాలంలో న్యాయం జరగక పోవడం వల్లనే మహిళల్లో అభద్రతా భావం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయని భయంతో వెలుగులోకి రాని ఘటనలు ఇంకా అనేకం ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వంటింటికె పరిమితం కాకుండా, సామజిక అంశాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, మహిళలు స్వీయ రక్షణ శిక్షణతో పాటు మహిళల రక్షణకై ఉన్నా చట్టాలపై అవగాహన పెంచుకొని తమ హక్కుల కోసం పోరాడాలని, సాటి మహిళకు అన్యాయం జరిగితే సానుభూతి చూపడంతో ఆగకుండా న్యాయం జరిగే వరకు తోడుగా ఉండాలని సూచించారు. మహిళలు ఒకరికి అండగా అందరూ అన్నట్లుగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సావిత్రి బాయి ఫూలే మరియు మల్లు స్వరాజ్యం లాంటి అనేకమంది మహిళలను ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతికి అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మరియు అమ్మాయిలు ఇప్పటికే అన్ని రంగాల్లో ముందున్నారని ఇంకా అమ్మాయిలు పురుషునితో సహా ప్రతీ ఒక్క రంగాల్లో ముందు వుండాలని సూచించారు. అనంతరం మహిళాదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సంధర్భంగా మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్, నాయకురాలు అఖిల, శ్రేయా మరియు విద్యార్థునీలు పాల్గొన్నారు.

# రాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని రాయిపల్లి సీ గ్రామంలో గురువారం నాడు బిసి కొత్త కాలనిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు మంజూరు అయినా విడుదలైన మహాత్మ గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 10 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణా పనులను రాయిపల్లి సీ గ్రామ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్ ప్రారంభించారు. ఈయొక్క కార్యక్రమంలో బొగ్గులంపల్లి ఎత్తిపోతల కమిటీ చైర్మెన్ యండి యాదుల్ పటేల్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి రేఖ ,, మాజీ సర్పంచ్ శ్యామమ్మ, మల్లయ్య. పిఎసిఎస్ డైరెక్టర్ మైసయ్య, రవికుమార్ పటేల్. ఫీల్డ్ అసిస్టెంట్ ధనంజయ యువత అధ్యక్షులు యండి జావేద్.కుమ్మరి సంగయ్య , బోయిని సంగయ్య, కొలుకూరి విట్టల్ వార్డు మెంబర్లు లక్ష్మీ అశోక్ కుమ్మరి రాములు కాశి రాజు దండు శివకుమార్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ పురపాలక బడ్జెట్ సమావేశాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మున్సిపాలిటీకి 2024 2025 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ 13 కోట్ల 49 లక్షల అరవై ఒక్క వేల రూపాయలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. ఈ మేరకు గురువారం సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ హాజరయ్యారు. మున్సిపల్ కౌన్సిల్ రూపొందించిన బడ్జెట్ లో ప్రారంభపు నిల్వ ప్రభుత్వ గ్రాంట్లను కలుపుకొని బడ్జెట్ను అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మున్సిపల్ కమిషనర్ ఉమా మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్స్ సభ్యులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు సంగారెడ్డి పట్టణంలో న్యూరో మరియు డయాబెటిక్ ఉచిత క్యాంపు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణం రైతు బజార్ ఎదురుగా ఉన్న సాహితి హాస్పిటల్ లో ఈనెల 15వ తేదీ శుక్రవారం ఉచిత న్యూరో మరియు దయాబెటిక్ క్యాంపు నిర్వహించబడుతుందని సాహితీ హాస్పిటల్ అధినేత సాహితీ రాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో మొట్టమొదటిసారిగా 24 గంటలు న్యూరాలజిస్టు అందుబాటులో ఉంటారు. ఉచిత న్యూరో మరియు డయాబెటిక్ క్యాంపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. సాహితీ హాస్పిటల్ లో ప్రతి రోజు ఈ ఆరోగ్య సమస్యలకు, వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించబడును. నరాలకు సంబందించిన సమస్యలు, పక్షవాతం, మూతి వంకర, వెన్నుపూస నొప్పి, ఫిట్స్, మూర్ఛవ్యాధి, స్పృహ తప్పుట, కాళ్లు చేతులు తిమ్మిర్లు, కాళ్లు చేతులు మంటలు, తలనొప్పి, మైగ్రెన్, తలత్రిప్పుట, కళ్లు తిరగటం, కండరాల నొప్పులు, నరాల బలహీనత, కాళ్లు చేతులు వణుకుట, మెదడులో రక్తం గడ్డ కట్టడం, మెదడు జ్వరము, నిద్రకు సంబంధించిన సమస్యలు, పిల్లలలో వచ్చు ఫిట్స్, ఆలోచన శక్తి తగ్గడం, మాట తడబడటం, పదాలను సరిగ్గా ఉచ్చరించలేక పోవడం, ఒకవైపులా బలహీనంగా ఉండటం, అడుగులు తడబడటం, మెడనొప్పులు, నడుము నొప్పులు, నడకకు సంబందించిన సమస్యలను ప్రముఖ వైద్యులు డాక్టర్ బీ ఎస్ రెడ్డి, ఎం బీ బీ ఎస్, ఎం డీ, డీ ఎం కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ చే వైద్య పరీక్షలు మరియు చికిత్స అందించబడును. బీ పీ, షుగర్, థైరాయిడ్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ,అస్తమా, పచ్చకామెర్లు, టీ బీ, పాముకాటు, పాయిజన్, శ్వాసకోశ వ్యాధులు, జ్వరం, దగ్గు మొదలగు వాటికి ప్రముఖ దయాబెటిక్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, ఎం బీ బీ ఎస్ ఉస్మానియా, ఎం డీ నిమ్స్, జనరల్ ఫిజీషియన్ మరియు దయాబెటాలజిస్ట్ చే వైద్య పరీక్షలు, చికిత్స చేయబడును.

# తూప్రాన్ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం సమావేశం




తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ సాధారణ సమావేశాన్ని, బడ్జెట్ సమావేశాన్ని తూప్రాన్ మున్సిపల్ లో ఉదయం 11 గంటలకు ఇంచార్జ్ చైర్మన్ సంద్యాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అజెండాలో పేర్కొన్న పలుఅంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బడ్జెట్ పై నిర్వహించిన సమావేశంలో బడ్జెట్ రాబడి వ్యయాలను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాజా మోహినుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ మేనేజర్ రఘు, మున్సిపల్ ఆర్ఐ రమేష్, దుర్గయ్య, లు పాల్గొన్నారు.

# మనోహరాబాద్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండల కేంద్రంలో దండుపల్లి శివారులోని ఐటిసి కంపెనీ వారు అమర్చిన 24 క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలను జిల్లా ఎస్పీ బాలస్వామి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి సామ వెంకట్ రెడ్డి, తూప్రాన్ సీఐ కృష్ణ గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వెంకట్ గౌడ్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

